ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 13.03.2025 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. శాసన సభ బడ్జెట్ సమావేశంలో స్పీకర్‌పై అవాంఛనీయ వ్యాఖ్యలు చేసినందుకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి సస్పెండ్ అయ్యారు.
2. దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వివక్ష చూపుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు.
3. ప్రపంచవ్యాప్తంగా జూన్ 21న జరగనున్న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవానికి 100 రోజుల కౌంట్‌డౌన్ గుర్తుగా కేంద్ర ఆయుష్ మంత్రి ప్రతాప్‌రావు జాదవ్ న్యూఢిల్లీలో యోగా మహోత్సవ్- 2025ను ప్రారంభించారు.
4. రాష్ట్రంలో పంట సంక్షోభాన్ని పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విమర్శించారు.

------------------------

**ASSEMBLY**

తెలంగాణ శాసన సభ ప్రస్తుత బడ్జెట్ సమావేశాలు పూర్తయ్యేవరకు హాజరుకాకుండా - బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ని - స్పీకర్ గడ్డం ప్రసాద్

కుమార్ ఈ రోజు సస్పెండ్ చేశారు. శాసన వ్యవస్థను అగౌరవపరిచే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోరుతూ.. ఈ అంశాన్ని నైతిక విలువల కమిటీకి పంపాలని సూచించారు. ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు సస్పెన్షన్‌ను ప్రతిపాదించగా, అందుకు ఆమోదిస్తూ - జగదీశ్‌రెడ్డిని సభ నుంచి వెళ్లిపోవాలని స్పీకర్ ఆదేశించారు. వార్షిక బడ్జెట్ సమావేశాల తొలి రోజైన నిన్న ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని శాసనసభ ఈరోజు చేపట్టింది. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై వాడీవేడిగా చర్చ నేపథ్యంలో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. దీంతో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ - సభను వాయిదా వేశారు. ప్రభుత్వ విప్ - ఆది శ్రీనివాస్ తీర్మానాన్ని ప్రవేశపెట్టి చర్చను ప్రారంభించగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి చర్చ సందర్భంగా అనుచిత వ్యాఖ్యలు చేయడంతో సభలో ఉద్రక్తత నెలకొంది. కాంగ్రెస్ ప్రభుత్వం - ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, గవర్నర్ ప్రసంగంలో వాటిని నెరవేర్చినట్లు గవర్నర్ తో చెప్పించారని జగదీష్ రెడ్డి విమర్శించారు. ఆయన వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అభ్యంతరం వ్యక్తం చేయడంతో మాటల యుద్ధానికి దారితీసింది. ఈ తరుణంలో స్పీకర్ గడ్డం ప్రసాద్, జగదీశ రెడ్డి అంశం నుంచి తప్పుకోవద్దని కోరారు. స్పీకర్ నిష్పక్షపాతంగా వ్యవహరించాలని జగదీశ్ రెడ్డి కోరడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. దీనిపై జగదీశ్ రెడ్డి క్షమాపణ చెప్పాలని, ఆయనను సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు.

**MSL/DESK**

-----------------------

**ADD ASSEMBLY**

బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేను సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ ఆ పార్టీ కార్యానిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు నేతృత్వంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ సాయంత్రం - ట్యాంక్‌బండ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసనకు దిగారు. ఈ సందర్భంగా తారక రామారావు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే సస్పెన్షన్ ఉపసంహరించుకునేంత వరకు తమ నిరసన కొనసాగుతుందని తెలిపారు. ఈ అంశంపై రేపు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపడతామని, సస్పెన్షన్ - అప్రజాస్వామికమని అన్నారు. అనంతరం పోలీసులు నిరసన తెలుపుతున్న వారిని వ్యాన్ లో ఎక్కించి తెలంగాణ భవన్ కు తరలించారు.

**SDP**

--------------------------

**SEETHAKKA**

బీఆర్ఎస్ పార్టీ అహంకారపూరితంగా వ్యవహరిస్తోందని, స్పీకర్‌తో పాటు ఇతర ప్రముఖుల పట్ల గౌరవం లేదని – రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క విమర్శించారు. ఈరోజు శాసన సభ ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడుతూ మంత్రి బీఆర్ఎస్ నాయకులు - స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను ఆయన నేపథ్యం కారణంగానే "దళిత్ స్పీకర్" అని సంబోధించారని ఆరోపించారు.

**DESK**

---------------------------

**MEETING**

దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వివక్ష చూపుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. మార్చి 22న చెన్నైలో జరిగే సమావేశానికి ఆహ్వానిస్తూ తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ రాసిన లేఖను తమిళనాడు పురపాలక శాఖ మంత్రి కె.ఎన్. నెహ్రూ నేతృత్వంలోని డిఎంకె పార్టీ ప్రతినిధి బృందం అందజేసిన తర్వాత రేవంత్ రెడ్డి ఈ అభిప్రాయం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ కుట్రను తిప్పికొట్టాలని అంటూ, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అనుమతితో సమావేశానికి హాజరవుతానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

---------------**బైట్**-----------

నియోజకవర్గాల విభజనపై చర్చించేందుకు తెలంగాణ ప్రభుత్వం అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చిందని కూడా చెప్పారు.

**MIDDAY**

-----------------------

**YOGA MAHOTSAV**

జున్ 21 వ తేదీన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవానికి వంద రోజుల కౌంట్ డౌన్ పురస్కరించుకుని - కేంద్ర ఆయుష్ శాఖ మంత్రి ప్రతాప్ రావ్ జాదవ్ - ఈరోజు - న్యూ ఢిల్లీ లో - యోగా మహోత్సవ్-2025 ను

ప్రారంభించారు. ఈ సందర్భంగా - కేంద్ర మంత్రి మాట్లాడుతూ - ఈ వంద రోజుల్లో దేశవ్యాప్తంగా - పది వేల ప్రదేశాలలో - యోగా సంగం కార్యక్రమాలతో పాటు - 10 ముఖ్యమైన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు - తెలియజేశారు. 10 భాగస్వామ్య దేశాలతో యోగా బంధన్, యోగా మార్పిడి కార్యక్రమం నిర్వహిస్తామని కూడా చెప్పారు. దేశంలోని 10 వేల ప్రాంతాల్లో యోగా సంగమం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జాదవ్ తెలియజేశారు.

**బైట్ - ప్రతాపరావు జాదవ్**

ప్రపంచంలో 30 కోట్ల మంది యోగా సాధన చేస్తున్నారని, యోగా వల్ల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని మంత్రి అన్నారు.

**NSD**

---------------------

**బ్రేక్**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం ఎక్స్ హ్యాండిల్ @ Air news _hyd ను ఫాలో అవ్వండి. AIR NEWS HYDERABAD యూట్యూబ్ ఛానల్‌ను సబ్‌స్క్రైబ్ చేయండి.

--------------------

**BANDI**

పంట సంక్షోభాన్ని పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో వ్యవసాయ ఉత్పత్తులకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని కేంద్ర

హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా 56 లక్షల ఎకరాల్లో వరి, 7 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న సాగవుతున్నప్పటికీ ప్రభుత్వం సరైన సమయంలో నీరు విడుదల చేయకపోవడంతో - సుమారు 10 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయని కేంద్ర మంత్రి ఈరోజు హైదరాబాద్‌లో విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆరోపించారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో - వ్యవసాయ సంక్షోభంపై తక్షణమే చర్చించి, రైతులకు అవసరమైన మద్దతు ప్రకటించాలని బండి సంజయ్ ప్రభుత్వాన్ని కోరారు.

**PN**

----------------------

**మంచిర్యాల జిల్లా...**

గంజాయి అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంచిర్యాల డిసిపి భాస్కర్ తెలిపారు...మహారాష్ట్ర లోని చంద్రపూర్ నుండి జిల్లాకు గంజాయి అక్రమ రవాణా చేస్తున్న అరుగురూ నిందితులను పట్టుకొని వారి వద్ద నుండి కిలో 40 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు... గంజాయి మత్తులో పడి యువత తమ భవిష్యత్ నాశనం చేసుకుంటుందని అన్నారు...

**డిసిపి భాస్కర్ సౌండ్ బైట్....**

**పీటీసీ**

--------------------

**ఆదివాసీల అభివృద్ధి కోసం చర్యలు**

ఆదివాసీల ఆరోగ్య అభివృద్ధి కోసం చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు అన్నారు జిల్లాలోని జైనూరు మండల కేంద్రంలో పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా ప్రతిమ ఆసుపత్రి సౌజన్యంతో గిరిజనుల కోసం నిర్వహించిన ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం గిరిజనుల ఆరోగ్యం కోసం మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశామని, తెలిపారు.

**BYTE- జిల్లా ఎస్పీడీవి శ్రీనివాసరావు**

**పీటీసీ**

--------------------------

**WEATHER**

తెలంగాణలో కొన్ని ప్రాంతాల్లో రానున్న మూడు రోజుల్లో ఉదయం సమయాల్లో పొగమంచు నెలకొనే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. అలాగే రాష్ట్రంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు క్రమంగా 2 నుంచి 4 డిగ్రీల సెల్సియస్ వరకు పెరిగే అవకాశం ఉందని కూడా ఆ శాఖ పేర్కొంది.  కాగా గడిచిన 24 గంటల్లో రాష్ట్రంలో పొడి వాతావరణం నెలకొంది.  ఆదిలాబాద్ జిల్లాలో అత్యధికంగా 38.9 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది.

**PN**

--------------------------

**ఎండ్**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి సాయంత్రం 7 గంటల 05 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

--------------------------

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 13th MAR, 2025**
**SDP:HR (Released at 16:29) PAGE NO: 01**

**RAILWAYS:** Under the "Amrit Bharat Station Scheme" (ABSS) the Khammam Railway Station is undergoing significant redevelopment with an estimated expenditure of 25.41 crore rupees. This initiative is part of Indian Railways' broader vision to modernise stations across the country, ensuring world-class amenities and enhanced passenger convenience. The station is strategically located, serving as a crucial hub for North-South connectivity. The redevelopment aims to improve passenger comfort with facilities such as air-conditioned waiting rooms, escalators, and improved amenities. These upgrades will significantly enhance the travel experience for passengers using Khammam Railway Station, according to the South Central Railway (SCR) statement. PTC/KMM 10

**WEATHER:** Mist or hazy conditions are likely to prevail during morning hours at isolated pockets in Telangana during the next three days. The Meteorological Centre said in its daily weather report that the maximum temperatures are likely to gradually rise by 2-4 degrees Celsius in the State during the same period. Dry weather prevailed in the State during the last 24 hours. The highest maximum temperature 38.9 degrees Celsius was recorded at Adilabad in Telangana yesterday, the report added. PN(MUST) 7

**YOGA MAHOTSAV:** Union Ayush Minister Prataprao Jadhav today inaugurated Yoga Mahotsav- 2025 in New Delhi, to mark the 100 day countdown to 11th International Yoga Day, to be held on 21st June across the globe. On the occasion, the Minister also announced that within 100 day ten significant events will be organised in different parts of the country. He said Yoga Bandhan, a Yoga exchange program with 10 partner countries will be conducted. Jadhav informed that Yoga Sangam program will be organised at 10 thousand locations in the country. [SB- Prataprao Jadhav] The Minister said 30 Crore people practise Yoga in the world. He added that Yoga has immensely benefited people. NSD 9

**SEETHAKKA:** Telangana Panchayat Raj, Women and Child Welfare Minister Dr Danasari Anasuya Seethakka criticised the BRS party for its alleged arrogance and lack of respect for the Speaker and other prominent figures. Chit-chatting with the media in the Assembly lobby today, Seethakka accused BRS leaders of addressing

Speaker Gaddam Prasad Kumar as "Dalit Speaker" solely because of his background. DESK 6

-

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 13th MAR, 2025**
**SDP:HR (Released at 16:41) PAGE NO: 02**

**MEETING:** Chief Minister Revanth Reddy termed the delimitation exercise as a 'limitation for the South India' and labelled it as a conspiracy against the Southern States. He expressed the views after a delegation of the DMK party led by Tamil Nadu Municipal Administration Minister K.N. Nehru handed over a letter written by Tamil Nadu Chief Minister M.K. Stalin inviting him for a meeting on March 22nd in Chennai to discuss the delimitation exercise and the fear of South being reduced to a few seats. Revanth Reddy said that Central Government's 'conspiracy' should be exposed and thwarted. The Chief Minister assured he would attend the meeting with Congress party high command's permission, The Chief Minister also said Telangana government has called for an all-party meeting to discuss the delimitation of the constituencies. MIDDAY 12

**ASSEMBLY:** Telangana Assembly Speaker Gaddam Prasad Kumar suspended BRS MLA Jagadish Reddy for the entire Budget Session of Assembly. Deputy Chief Minister Bhatti Vikramarka called for strict action against those disrespecting the legislative system and suggested referring the matter to the Ethics Committee. IT Minister Sridhar Babu proposed the suspension, which the Speaker approved, ordering Jagadish Reddy to leave the House . Earlier in the day the Legislative Assembly today the House took up a motion to express thanks for the Governor's address to both Houses yesterday on the first day of Annual Budget session. The Legislative Assembly witnessed high drama as Speaker Gaddam Prasad Kumar was forced to adjourn the House following a heated debate on the Motion of Thanks to the Governor's address. Initiating the debate, Government Whip Adi Srinivas introduced the motion, but tensions flared when BRS MLA Jagadish Reddy took the floor. The former Minister dismissedGovernor's speech as an AI generated script, charging Congress government with filling it with lies. He said Congress did not fulfill its promises, but claimed to have delivered them in the Governor's speech. Congress MLAs objected to his comments, leading to a war of words. At this juncture, Speaker Gaddam Prasad asked Jagadish Reddy not to deviate from the subject.The situation escalated when Jagadish Reddy challenged the Speaker's impartiality. On this Congress MLAs demanded an apology and even suspension of Jagadish Reddy. MSL/DESK 20

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 13th MAR, 2025**
**SDP:HR (Released at 17:12) PAGE NO: 03**

**DIGITAL CREATORS:** Union Commerce and Industry Minister Piyush Goyal has called content creators the digital ambassadors of the country. Addressing an event in New Delhi today, Goyal underlined that responsible content, innovative storytelling, skill development, and the export of Indian creativity are the four major aspects of the creative industry. He emphasized the vast opportunities in the country's creative sector, stating that this industry has already become a multi-billion-dollar sector and employs a large number of people across the country.NSD7

**BANDI:** Union Minister of State for Home Affairs Bandi Sanjay Kumar criticised State government for its negligence in addressing the ongoing crop crisis, which has resulted in extensive damage to agricultural produce. In a statement issued in Hyderabad today, the Union Minister alleged that despite paddy being sown on 56 lakh acres and maize on 7 lakh acres across the State, approximately 10 lakh acres of crops have dried up due to government's failure to release water at the right time. He urged government to discuss the crisis immediately in ongoing Assembly session and announce necessary support for farmers.PN 8

**SPORTS AGE FRAUD:** The Youth Affairs and Sports Ministry has invited public and stakeholder feedback on the draft National Code Against Age Fraud in Sports (NCAAFS) 2025, aimed at curbing age fraud, protecting genuine athletes, and ensuring fair competition. The proposed code introduces strict penalties for falsifying age records and a centralized verification system. Stakeholders and the general public can submit their suggestions to the Ministry by the 31st of this month at section.sp3-moyas@gov.in. NSD 7

**ADD ASSEMBLY:** Protesting against suspension of its party MLA from the assembly for the rest of session . The BRs party MLAs, and MLCs led by its Working President Taraka Rama Rao staged protest in front of Dr. BR Ambedkar Statue at Tankbund this evening. Speaking at the dharna venue, the BRS working President said the party will continue its protest till MLA's suspension is revoked. He said the party will also hold protest across the State tomorrow on the issue and termed the suspension as undemocratic and blot on democracy. SDP 7



**HALF DAY SCHOOLS:** Half-day schools will begin in Telangana from day after tomorrow, as per the orders issued by the School Education Department. According to the directive, all government, aided, and privately owned primary, upper primary, and high schools will operate from 8 am to 12:30 pm, till April 23. Students will be provided with a mid-day meal at 12:30 pm and sent home

afterward. The Director of School Education has clarified that special classes will continue for 10th-class students preparing for the public examinations. PN 7

**HEADLINES**

1. BRS MLA Jagadish Reddy suspended for his unsavoury remarks against Speaker for the entire Budget Session of Assembly.
2. Chief Minister Revanth Reddy terms the delimitation exercise as a 'limitation for the South India' and labelled it as a conspiracy against the Southern States.
3. Union Ayush Minister Prataprao Jadhav inaugurates Yoga Mahotsav-2025 in New Delhi, to mark the 100 day countdown to 11th International Yoga Day, to be held on 21st June across the globe.
4. Union Minister of State for Home Affairs Bandi Sanjay Kumar criticises State government for its negligence in addressing the ongoing crop crisis, resulting in extensive damage to agricultural produce.

**ORDER**

ASSEMBLY – ADD ASSEMBLY – SEETHAKKA – MEETING -

**BREAK**

DIGITAL CRETIONS – YOGA MAHOTSAV - SPORTS FRAUD – BANDI – RAILWAYS – WEATHER – HALF DAY SCHOOLS - OTHER ITEMS IF ANY.....